

రాజమహేంద్రవరమున

శ్రీ దుర్గాసినీటోన్ కంపెనీవారి స్వంతస్టూడియోలో తయారుకాబడి

తెలుగు మాట్లాడు ఫిల్ము.

SREE
DURGA CINETONE CO.,
RAJAHMUNDRY

Proprietors:-

N. V. Krishnamurty & Bros.

Present

Sampurna Ramayanam

TELUGU TALKIE.

Produced in their own Studio.

Recorded on New Fidelytone System.

Photography:—

Govind Bhadsavala.

Assisted by:—

A. D. Wadadekar.

Sound Recorded by:—

P. L. Kapoor.

Assisted by:—

S. V. Divetia.

Edited by:—

Vithal R. Prabhu.

Processing by:—

K. M. Parlkar & J. B. Joshi.

Production Manager:—

N. Surayya.

Business Manager:—

N. V. Krishna Murty.

Directed by:—

I. Nagabhushana Row

&

N. B. Narayana.

Assisted by:—

D. Narasimha Row.

పురుష పాత్రలు.

దశరథుడు:—	ము. అ. సుబ్బారావుగా
వశిష్టుడు:—	కం. వీరభద్రరావుగా
యజ్ఞపురుషుడు:—	డి. వి. సుబ్బారావుగా
సుమంతుడు.—	పా. వెంకటరత్నంగా
1వ రాముడు:—	ము. నారాయణరావుగా
1వ లక్ష్మణుడు:—	ఇ. సుబ్రహ్మణ్యంగా
1వ భరతుడు:—	ము. సూర్యనారాయణమూర్తిగా
1వ శత్రుఘ్నుడు:—	కొ. వెంకటరావుగా
2వ రాముడు:—	న. రామానుజాచార్యులుగా
2వ లక్ష్మణుడు:—	న. తిరువెంగళాచార్యులుగా
విశ్వామిత్రుడు:—	జ. గంగన్నగా
మారీచుడు:—	కా. అప్పలస్వామిగా
సుబాహుడు:—	జ. వెంకట్రావుగా
జనకుడు:—	వ. సత్యనారాయణగా
3వ రాముడు:—	బొం. నారాయణమూర్తిగా
3వ లక్ష్మణుడు:—	ము. సూర్యనారాయణగా
3వ భరతుడు:—	చ. వెంకటేశ్వరరావుగా
3వ శత్రుఘ్నుడు:—	క. వెంకటరత్నంగా
సుగ్రీవుడు:—	భ. జగన్నాధరావుగా
హనుమంతుడు:—	ముసునూరి సూర్యనారాయణ భాగవతార్ గా
అంగదుడు:—	కొ. నరశింహంగా
జాంబవంతుడు:—	కొ. వీరాస్వామిగా

రావణుడు:— యస్. వి. క్రిష్ణమాచారిగారు

ఇంద్రజిత్తు:— అం. శంకరరావుగారు

విభీషణుడు:— ఖం. భానుమూర్తిగారు

వనపాలకుడు:— అ. వెం. శివరావుగారు

స్త్రీ పాత్రలు

కౌశల్య:— గొల్లపల్లి సత్యవతి అనే స్వరాజ్యం

సుమిత్ర:— జే. లక్ష్మీకాంతం

కైక:— చి. కాంతామణి

మొదటిసీత:— పుష్పవల్లి తాయారమ్మ

రెండవసీత:— స. రమణీమణి

సులోచన:— రా. భానుమతి

మండోదరి:— మ. వెంకటలక్ష్మి

అహల్య:— ఎం. సత్యవతి

మంధర:— కా. సరసీరుహం

శూర్పనఖ:— క. రామలక్ష్మి

పాటలు:— అయ్యగారి బాపిరాజు శర్మగారు

నటనాధ్యాపకుడు:— ము. జగ్గరాజుగారు

గీతావాద్యములు:— క. యల్. నరసింహము, పి. యస్. నారాయణ పాత్రుడు, వై. కోటిలింగం, క. భుజంగరావుగార్లు

సన్నాయి పాట:— బి. వైడిస్వామిగారు

చిత్రకారుడు:— అ. శ్రీనివాస్ గారు

సహాయకుడు:— యస్. వెంకట్రావుగారు

మేస్త్రీ:— పి. రాజగోపాలం గారు

వేషధారణము:— పి. సుబ్బారావు, ము. వీరన్నగార్లు

శిల్పకారుడు:— వి. వైద్యలింగం బత్తర్ గారు.

ఇందలి అంశములు.

పుత్రకామేష్టి. యజ్ఞగుండమునుండి యజ్ఞపురుషుడు ప్రత్యక్షు దశరథునకు పాయస మిచ్చి అదృశ్యుడగుట. చిన్ని రామ, లక్ష్మ భరత, శత్రుఘ్నుల ఆటలు. దశరథుని దర్బారు. విశ్వామిత్రుడు య సంరక్షణార్థము రామలక్ష్మణుల దీసికొనిబోవ వచ్చుట. తాటకి వ యజ్ఞసంరక్షణ, మారీచ సుబాహుల శిక్షించుట. విశ్వామిత్రు రామలక్ష్మణుల సీతా స్వయంవరమునకు దీసికొని బయలుదేరు అహల్యా శాపవిమోచనము. జనకుని దర్బారు. రాజులందరు వి విరువ యత్నించుట. విశ్వామిత్రుని ప్రోత్సాహమున శ్రీరాము విల్లు విరచి సీతను పెండ్లాడుట. కైక భవనము. మంధర శ్రీరాము పట్టాభిషేక సమాచారము ఆమెకు దెల్పి బోధనచేసి, దశరథుడు కిచ్చిన వరములు జ్ఞాపకము చేసి, రాముని పదునాలుగు సంవత్సరము అడవులకు బంపునట్లును, భరతునకు పట్టాభిషేకము జేయునట్లు కోరుట. దశరథుడు మూర్ఛిల్లుట.

శ్రీరాముడు కౌశల్యవద్ద శెలవుపుచ్చుకొని సీతాలక్ష్మణులతో అడవులకు బయలుదేరుట. గుహుని సాయమున నది దాటుట.

అరణ్యమున సీతారామ లక్ష్మణులు ఆశ్రమము కట్టుకొ చుండ భరతశత్రుఘ్నులు వచ్చుట. భరతుడు శ్రీరాముని మ అయోధ్యకు రమ్మని బ్రతిమాల, ఆతడు ఒప్పుకొననందున ఆతని పా కల దీసికొనిపోయి పట్టాభిషేకము చేయుట.

రావణుని చెల్లెలు శూర్పనఖ లక్ష్మణుని పెండ్లాడుమని కోర,
కు చెవులు కోసి పంపుట.

రావణుడు మారీచుని మాయలేడిగా బంప, రాముడు దానిని
కొరకు తెచ్చుటకు బయలుదేరుట. మారీచు చనిపోవుచు "హా!
క్ష్మణా!" యని కేకవేయ లక్ష్మణుడు సాయమునకు బయలుదేరుట.
వణుడు ఋషివేషమున భిక్షుకు వచ్చి నిజరూపము జూప, సీత
ర్ఛిల్లియుండ భూమి గడ్డతో పెల్లగించి, ఆకాశమార్గమున యెత్తు
నిపోవుట. రామలక్ష్మణులు సీతను వెదుక బయలుదేరి జటాయువువల్ల
ను రావణుడు యెత్తుకొని పోయెనని తెలిసికొనుట. శబరి రామ
క్ష్మణులకు ఫలములదెచ్చి యిచ్చి సుగ్రీవుని సాయము కోరుమని
ప్పుట.

సుగ్రీవమైత్రి. వాలిసుగ్రీవుల యుద్ధము. చెట్టు చాటునుండి
ముడు వాలిని జంపుట. హనుమంతుడు, జాంబవంతుడు మొదలగు
రిని సుగ్రీవుడు సీతను వెదుకబంపుట. వెదకి వెదకి సముద్రతీరము
బోయి హనుమంతుడు లంకకు దాటుట. లంకయంతయు వెదకి
ను కనుగొనలేక తుదకు అశోకవనము ప్రవేశింప, ఆసమయమున నే
వణుడు సీతను వశపరచుకొనయత్నించి ఆమె లొంగనందున బెదిరించి
వుట. ఆంజనేయులు అశోకవృక్షమునుండి దిగి సీతకు రామలక్ష్మణు
యోగక్షేమము జెప్పి ఆనవాలుగ దెచ్చిన అంగుళీయము జూపుట.
అంతకు నమ్మనందున విశ్వరూపము జూపుట. సీత శిరోమణి
మునకు ఆనవాలుగ బంపుట. హనుమంతునివలన అక్షయకుమారుడు
పోవుట విని రావణుడు ఇంద్రజిత్తును బంప, ఆతడు బ్రహ్మాస్త్ర
ప్రయోగము జేసి హనుమంతుని బంధించి దీసుకొని పోవుట. దర
రున విభీషణుని ప్రోత్సాహమున, రావణుడు హనుమంతుని శిక్షింప
తోకకు గుడ్డలుకట్టి వెలిగించి వదలివేయించుట. లంకాదహనమ
విభీషణుడు అన్నకు హితబోధనజేయ, ఆతడు విభీషణుని తన్నుట. వి
షణుడు శ్రీరాముని శరణుజొచ్చుట. అంగద రాయబారము. యు
ప్రారంభము. ఇంద్రజిత్తు మేఘములయందు యుద్ధము. లక్ష్మణుడ
హనుమంతునిపై నెక్కి ఇంద్రజిత్తును జంపుట. సులోచన రామలక్ష్మ
ణులను తనభర్త మృతకళేబరము కొరకు ప్రార్థించుట. దైవప్రార్థన
తెగియున్న చేతులును, తల మరల మొండెమును జేరి ఇంద్రజిత్తు
భార్యను కలుసుకొని ఇరువురు అగ్నిహోత్రమున భస్మమై వారిఆత్మల
వైకుంఠమునకు బోవుట.

మండోదరి రావణుని యుద్ధము మానుమని బ్రతిమాలుట
రావణుడు ఆమెను లక్ష్యపెట్టక యుద్ధమునకు బోవుట. లక్ష్మణమూర్ఛ
హనుమంతుడు సంజీవ పర్వతము దెచ్చుట. రామరావణ యుద్ధము
రావణునకు తలబోను తల మరల వచ్చుట. విభీషణునివలన విని రా
ణుని కడుపుననున్న అమృత భాండమును రాముడు బాణముచే
కొట్టుట. రావణుని మరణము. సీత అగ్నిప్రవేశము. విమానముపై
అయోధ్యకు బోవుట. శ్రీరామ పట్టాభిషేకము.


శ్రీ

దుర్గా సినీటోన్ కంపెనీలో

తయారగుచున్న ఫిల్ములు.

పాంచాలీ కళ్యాణము.

సారంగధర.



శుభమస్తు. నరసాపురము

శ్రీ దుర్గా సినీటోన్ కంపెనీవారి

శ్రీ

సంపూర్ణ రామాయణము.

కళ్యాణిరాగం—త్రిపుట తాళం.

1. ప్రార్థన:—

శ్రీ సీతారామచంద్ర - హే శ్రీకర
శ్రితజన మందార - దీనావనా ॥శ్రీ
శ్రీదుర్గా సినీటోన్ వాసక
సకల - మానసేంద్ర మనోరంజక. ॥శ్రీ
పావనహృదయ - హే ముకుంద - భక్తజనపరి
పోషక - దురితదమన - తోయజాక్ష
సుగుణాభరిత - సుజనవినుత - సుమహిత చరిత
సకల మా - శుభములన్ - మా కొసగుమా ॥శ్రీ

2. కౌసల్య:—

దుర్గరాగం—ద్విపద తాళం.

స్వామి - తరియించితిమిక నీకృపచే
కోర్కెలెల్ల - ఫలియించెనుగ ॥స్వా

తనయులు లేరని - తపియించెడుమా
దైన్యము బాసెను - పరమేశ
కరుణాకర - భవహర ॥స్వా॥

రాముడు:—

తిలాంగురాగం—రూపకం తాళం.

మంచివారమనగ - సంచరింపవలెనురా - మనము ॥మం॥
కొంచెమైన కీర్తి వలయురా॥
గురులమాట మీరరాదు
పరుల నిందలాడరాదు
పరమపురుషు కొలువుమనకు
పుణ్యమొసగురా ॥మం॥

కౌసల్య:—

కాఫీజిల్లా—త్రితాళ్

అలసితివా - ననుగన్న నాతండ్రి ॥అ॥
పాలుమీగడల - బెట్టెదనయ్య - వడివడినాటల నాడబోకుమా
రవికులసోమ - రాఘవరామ - రమ్యసద్గుణవిరాజమాననీ॥వల॥

దశరథుడు:—

చం. ఘనగుణశాలి ప్రాణములకంటె బ్రియుండగు రామచంద్రునిన్
జనసుత నొంటిబంపి నిమిషంబయినన్ మన జాల; వంశ వ
ర్ధనుడగునట్టి యీ తలిరుప్రాయపు ముద్దులకుఱ్ఱడేల నీ
యనుమతి నేనవచ్చెద సురారులజంపి మఖంబు గావగన్॥

వశిష్ఠుడు:—

చం. ఇనకులవర్య తాదొలుత నిచ్చెదనంచు వచించి వేడ బో
యిన గడులోభబుద్ధి దుదినీక పెనంగిన యాగ పూర్తముల్
పని చెడిపోవునంచు మును పల్కిరి గాన నధర్మవృత్తి గై
కొనక స్వధర్మమూది రఘుకుంజర రామునిబంపుమిత్తరిన్॥

7. రామలక్ష్మణులు:—

సురటరాగం—త్రితాళ్.

మది సందియమందగనేల - యీలీల - ధైర్యవిశాల
వైరిజనుల - వధియింతు మవలీల ॥మ
మునివరుయాగము - మనిపెదమయ్యా
ముదమలరగ - గనుమా - జనకా ॥మ
అసురవిజయులు నీ - ఆత్మజులనగ - మేమరుదెంతుము
గనుమా - జనకా॥ ॥మ

8. రామలక్ష్మణులు:—

యమునకళ్యాణి—త్రితాళ్.

మౌనివరా - గురుసార్వభౌమ
ధన్యులమైతిమి - నీదుకృపచే ॥మౌ
గాసిలువారల - గాపాడెద
మీవొసగిన శస్త్రాస్త్రమహిమలచె ॥మౌ

9. అహల్య:—

అసావేరిరాగం—త్రితాళ్.

పరమపురుష - హేశ్రీశ
పతిచేనిట పాషాణమైననా - పాపముతొలగెన్ ॥ప
పావనమగునీ పాదరజముచే - పాపహర తరియించితిని
నేసతమున్ - నీపదమున్ - భజియింతున్ ॥ప

10. జనకుడు:—

చం. వినుడిదె నాదుపల్కు - పృథివీపతులార - భవుండు తొల్లి య
జిని త్రిపురాధినాథుల నజేయులగూల్చిన దివ్యమా శరా
సనమిది । దీని నెక్కిడిన సత్వఘనుండగువానికిచ్చి నా
తనయను భూమిజాతను ముదంబున పెండిలిసేతు నిప్పుడే॥

సీత:—

భాగేశ్వరి—ఆదితాళం.

మదికోరికలెల్లను తీరెఁ - మనసిజరూపుని
పాణిగ్రహింపన్ ॥మ॥
స్మరహరు చాపము - విరచిన ఘనుఁడౌ
రాఘవుడే - పతి యయ్యెను - నాకిట
ధన్యతగాంచితి నాహా ॥మ॥

కైక:— రాగం—తాళం

ఆహా నాభాగ్యమేమొ - ఆనందమా - మదిలోనఁ
నా కోర్కెలెల్లదీరన్ - నా నాథుడే నన్నేలఁ
నాపూర్వ పుణ్యమెల్లన్ - ఫలియింపగా - ధన్యనైతిఁ
కౌసల్యకన్న నన్నే - ఘనమంచు నెంచువాడై
శ్రీరామచంద్రుడే నఁ - గారాముతో పూజింపఁ॥

దశరథుడు:—

కమాచి రాగం—ఆదితాళం.

కామిని - కైకనాపై ఎంతప్రేమఁజూపునో - నాపై నాపై నాపై ॥ఎం॥
రాముఁడు రేపే - రాజగునని దెలుప - దయఁగాంచదా
రామా - నాపై దయఁజూపదా - నాపై నాపై నాపై ॥ఎం॥

4. దశరథుడు:—

చం. సతతము దల్లినట్లు బలుచందముల న్నినుగొల్చు జానకీ
పతి కహితంబుసేయ మది బట్టితివేమినిమిత్తమేనుదు
ర్మతివగు నిన్ను దీక్షగరల ప్రథితోరగినట్లు యిల్లుసే
ర్చితి జడబుద్ధిచే జనువుచేసితి నాత్మవినాశనార్థమై॥

15, రాముఁడు:—

ఉ. అమ్మవు కోరుదానవట । అయ్యకు సత్యము నిల్చునంట,రా
జ్యమ్మును తమ్ముడేలునట,। యాయటవిన్ మునిపాద పంకజ
తమ్ములసేవ కల్గునట,। ధన్యుడ గృత్యమిదాట నే యర
ణ్యమ్ముల కేగువాడనిదె ! యాభరతుఁ విభుజేయుడిచ్చటఁ

16. రాముడు:—

చం. జనపతి సత్యవాదియును సత్యవిచారుడు గాన మున్ను దా
ననుమతిజేసి వేడ్కమెయి నాడిన వాక్యము దప్పలేక నె
మ్మనమున నైకపుత్రునకు, మానవరాజ్యము నీదలంచె న
న్వనమున నుండుపొమ్మనె, నవారణలీల చతుర్దశాబ్దముల్॥

17. కౌశల్య:—

కాళింగడ — త్రితాళ్.

ఎటుల భరింపనేర్తునోకదా - నినుబాసి యసువుల
నోడల నిలిపికొని ॥ఎ॥
తనయా - యేగతి - తాళుదునో - మనమున
నాందోళన మధికంబయె ఆహా - యికేది
దిక్కు- నీమాతకు ॥ఎ॥

18. లక్ష్మణుడు:—

చం. కువలు సమస్త వన్యఫలపంక్తుల దెచ్చి యొసంగుచు న్నిశ
ల్పవినయబుద్ధి బద్ధగుణచాపముదాల్చి సుషుప్తిదక్కి క
న్గవకటు రెప్పవేయక సుఖస్థితి నెప్పుడు గాచుచుండగా
నవనిజగూడి నీవు గిరులందు విహారమొనర్చు టొప్పదే॥

19. కౌశల్య:—

హా - నా - తనయా - నీమాతను - బాసిపోదువా॥

6. భరతుడు:—

శా. రాముం బుణ్యగుణాభిరాము నెలమిం బ్రార్థించి తోడ్తెచ్చి ది
క్సీమాతిక్రమణ క్షమాన్వయల సత్కీర్తు ల్వెలుంగొంద ను
ద్దామ శ్రీ కభిషిక్తు జేయుదు రఘూత్తంసంబు రాకున్న నా
భూమీశాగ్రణి గొల్చి నిల్తు నటవీభూమిన్ తపోవేషినై॥

రాముడు:—

ఉ. ఆతత మద్వియోగ జనితార్తి దపించుచు మృత్యువొంది నా
చేత నసంస్కృతుండగుచు శీఘ్రమునన్దివి కేగె గాన వి
ఖ్యాత గుణాబ్ధికిన్ దశరథావని భర్తకుబుట్టినై సుదు
ర్జాతుడనైన నేను వరుసన్ జనియించుట వ్యర్థమేకదా॥

2. భరతుడు:—

ఉ. నీదగు రాజ్యలక్ష్మి ధరణీవర! యేను భరింపజాల, ని
త్యోదయ సంపదల్ వరలుచుండ ప్రజాపరిపాలనక్రియా
పాదన లీలతో భువనభారము పూనగ నేగుదెమ్మయో
ధ్యాదయి తత్వమన్యులకు నర్హముగాదు మహాత్మ! రాఘవా!

భరతుడు:—

భాగేశ్వరి — ఆది.

రామభక్తిన్ - సామ్రాజ్యము - పరిపాలించెదనే
రామపాదుకల - రామునివలెనే మానసమున
తలపోయుచు సతమున్ ॥రా॥
రఘువరుడే యీ - ధరణీపతిగ - లోకము దలపగ
రామునిపేరన్ - సుఖములు గలుగగనే ॥రామ॥

24. సీత:—

ఈవన సోయగము - కనుగొనగ - ఆహా
ఎంత మనోహరమౌగా
పురమున గల సుందరతరమగు శృంకర
ముల నెల్లన్ - మరపించున్ గాదా
సలలితమగు యీ - జలపూరంబుల
వనతర మృగ సంతతుల గనుంగొన
శుకపికముల శారికల రవంబుల చో
ద్యమయ్యె శృంగారంబగు ఆహా

25. సీత:—

ముఖారిరాగం—

అనఘులార - యో - వనచరులార - భూజాతను - నన్
కాపాడగ రారే॥
నామొరలిక వినరేలా - యీలీలా॥
దశరథేంద్రు గారాబు కోడలినై - ధరణినాథుడౌ
జనకేశుని సుతనై - శ్రీరాముదేవిని నన్
బలిమినిగొనె - హా - మాయలచే అసురేశుండీలీల

26. రాముడు:—

ఉ. చారుకులాభిమానమును సన్నుత ధర్మము వీటిబుత్తురే
యారుచిరాంగి వేగబడి యప్రియవాక్యము లెన్నియాడిన
సైరణ సేయగాదగదె చండమృగోరగ రాక్షసోగ్రకాం
తారములోన నయ్యబల తమ్ముడ! యొక్కతె డించి వత్తు

లక్ష్మణుడు:—

క. చించెద దైత్యసంఘముల చిందరవందరచేసి బ్రహ్మ బా
ధించెద లోకపాలకుల ద్రెళ్ళగనేసెద భూతలమ్ము గ్ర
క్కించెద శైలరాజముల గీటడగించెద భూమినందనన్
గాంచెద తల్లడిల్లకుము కంజహితాన్వయ వార్ధిచంద్రమా॥

రాముడు:—

అసావేరి—త్రితాళ్.

జాడ - తెలియదాయె - హా - సఖియా
యేకాననసీమల కేగితివో॥
యేదనుజుల్ - పెనుమాయలచే - నినుగొంపోయిరో ॥జా॥

రాముడు:—

మాండ్—త్రితాళ్.

సుదతీ - యెటులన్ - భరియింతువోకద
ఏగతి బాముల సహియింతువో సఖి
పతినెడబాయగ - వనితామణి యెటు
బ్రతికెదో - యాయసురేశువిభ్రమోల ॥సు॥

సుగ్రీవుడు:—

హిందోళ్—ఆదితాళం.

తెలియదాయె - యెన్నడుసుఖముల - గాంచగగలనో
తెలియదాహా॥
రమణిని రాజ్యము బలిమినిగొనెగా - సోదరునేగతి నిర్జిం
చెదనో ॥తె॥

31. సుగ్రీవుడు.—

ఉ. విశ్రుతకీర్తియైన పృథివీసుత దేవనరాహిరాజిలో
కాశ్రితయయ్యెనేని రయమారగ జేకొని నష్టమైన వే
దశ్రుతియట్ల తెచ్చి వితతంబుగ నిచ్చెదనీకు నేను దీ
నాశ్రయనాదుమాట హృదయంబుననమ్మి త్యజింపుశోకమున్

32. ఆంజనేయుడు:—

ఉ. పావనమూర్తి రామనరపాలకు పంపున నబ్ధి దాటెదన్
దేవవిరోధి దొంగిలిన దేవినిజూచెద గానకుండినన్
లావునగడ్డతో బెటికి లంకయ తెచ్చెద నట్లుగానిచో
రావణుబట్టి తెచ్చెదను రామునిసన్నిధి కెన్నిరీతులన్॥

33. ఆంజనేయుడు:—

బేహాగ్—త్రితాళ్.

రామ - రామ - రామ - శీతా - రామా
రవికులసోమా రాఘవ ॥రామ
శ్రీరఘునందన శ్రితజన పాలన
కామిత ఫలదాయక వరదా నను
కరుణను బ్రోవగరావా - శ్రీరఘు ॥రామ
కరుణా చరణా - కాంచనచేలా
నిరతము నిన్నే స్మరియింతునుగద
సురవర మునిజన నుతచరణా రఘు ॥రామ
దశరథరామా - దైత్యవిరామా - తాపస
హృదయ నివాసా - భవహర తరియించితి
వారాశిను గన ॥రామ

34. ఆంజనేయుడు:—

ఉ. ఏనగ గహ్వరంబుల మఱే దనుజాంతికమందుగాక యే
కానలనుండెనో సుదతి కానగరాదిట నెందు జూచినన్
పూనికతోడ గ్రుమ్మరితి పూతచరిత్ర సుశీలసీతకై
దానవవల్లభుండెచట దాచెనో రాముని చేతిభీతిచే॥

35. సీత:—

రావేలా - రఘువంశసోమా - రామ
ఈచెరబాధలనే - భరియింపజాల
సతతమునీపద - సరసీజంబులనే
స్మరణచేతుగద - పురుషోత్తమరామ
కలుగదా - గొంపోవగ - నాపైదయ ॥రావే॥

36. రావణుడు:—

శా. భీమాటోప భుజప్రతాపమహిమన్ భీమాచలంబెత్తి సు
త్రామాద్యష్టదిగీశసైన్యముల సంగ్రామంబులోనోర్చి యు
ద్దామప్రౌఢి జెలంగుచుండెడు కళాధాముండ నాముందటన్
రామున్ గీముని చెప్పగిప్పనగరా రాకేందు బింబాననా॥

37. సీత:—

సీ. కూకటి ముడికినై కురులు గూడనినాడె
బెదరక తాటక బీచమణచె
గాధేయుడొనరించు క్రతువును రక్షింప
బెక్కండ్రు దైత్యుల నుక్కణంచె
నవనిపైవిలసిల్లు నఖిల రాజన్యులు
త్రేలెడెత్తగలేని విల్లువిఱిచె
ఘోరాటవులలోన గ్రుమ్మరుచప్పుడు
ఖరదూషణాది రాక్షసులజంపె
బాదరజమున నొకటాయి బడతిజేసె
లీలమాయామృగంబును గూలనేసె
రాజమాత్రుండె మేదినీరక్షకుండు
రామభూపాలు డాదినారాయణుండు॥

38. రావణుడు:—

చ. పడతిరో! యెంతనన్నిగిలిపల్కిన నిప్పుడు నిన్నుజంపకే
గడువడి రెండుమాసములు కట్టడచేసితినంతలోన నీ
వడుగమున్న సన్గలసి యర్ధిసుఖించిన మంచిదంతకీ
వొడబడవేని నిన్నలిది యోగిరమయ్యెడు నట్లొనర్చెదన్॥

39. ఆంజనేయుడు:—

కం. ఉన్నాడు లెస్సరాఘవు
డున్నాడిదె కపులగూడి యురుగతిరానై
యున్నాడు నిన్నుగొనిపో
నున్నాడిది నిజమునమ్ముముర్వీతనయా॥

40. ఆంజనేయుడు:—

సీ. నీలమేఘుచ్ఛాయ బోలు దేహమువాడు
ధవళాబ్జపత్ర నేత్రములవాడు
కంబుసన్నిభమైన కంఠంబు గలవాడు
బాగైనయట్టి గుల్భములవాడు
తిన్ననై కనుపట్టు దీర్ఘబాహులవాడు
ఘనమైన దుందుభిస్వనమువాడు
పద్మరేఖలుగల్గు పదయుగంబులవాడు
చక్కని పీనవక్షంబువాడు
గీ. కపటమెఱుగని సత్యవాక్యములవాడు
రమణి! రాముండు శుభలక్షణములవాడు

అన్న గుణముల యాపింప నెసగువాడు
వరుససౌమిత్రి బంగారువన్నెవాడు॥

1. ఇంద్రజిత్తు:—

భూఫ్—ఆదితాళం.

చవిచూపెద నాభుజబలంబు - బంధించెద నావానరు
నసురేంద్రా గనుమా
సురాసురుల గర్వభంగమొనరించితివా - నరాధముం
డనగనాకు సరియే
పోరికి రణంబుసేతునింక మదిదుఃఖమున్ - వీడుమా
గాంచుమా మనవినివినుమా॥

ఆంజనేయుడు:—

దాశరథే - కరుణాపయోనిధే
ధర్మాంబుధే - హేతారకనామం॥
కోమలపద రాజీవసుందరం - రామం - నీరదశ్యామం - రామం
ధర్మాంబుధే ॥దాశ॥

రావణుడు:—

శ్రీరాగం—త్రితాళ్.

మానసమున - కడుధీరుడనని - విఱ్ఱవీగి సుంతసందియము
దలంపక - మహాభీతి కలుంగుననినీ - గతిన్దలచి
మతిన్ విడచి - బలికెదో ॥మా॥
నిర్భీతిగ - చెలరేగి లోకముల - నీటడంచు నీమత్తగ
జమురా - వణుండనగ - దిక్పతుల్ సతుల - మంగళ
సూత్రము - లగచేత బట్టుకొని - అనవరతమునన్
స్మరించి గడగడ లాడుచుండుటలు యెరుంగవే

మానవ సామాన్యుడా - రాముడు మాకొక పగవాడురా
వానర - నీకిక మతిదూలెనా - క్రిందుగ లోకములై
పోయెనా - మదిలో భయంబుడిగి - బుద్ధిదూలి నా
తో - నిటుబలికిన - నీ నాలుక గోసెద ॥వ

44. విభీషణుడు:—

ఉ. పన్నగ సీతన మ్మనుజభర్త కొసంగి సుఖంపు మట్లు గా
కున్న నభంబు ప్రాకిన బయోనిధి సొచ్చిన గ్రిందదాగినన్
గ్రన్నన జంద్రభాస్కర పురందరు లడ్డమువచ్చి కాచినన్
నిన్ను వధించు రామధరణీపతి రావణ! నిక్కమింతయున్॥

45. ఆంజనేయుడు:—

చూచితి సీతను - కనలిగాల్చితి లంకాపురినెల్ల కపులార
రామునికడ కేగి - సేమముచెప్పగ పోదాము రండయ్యా ॥చ

46. ఆంజనేయుడు:—

మ. కనుగొంటిన్ కనులార జానకిని లంకాద్వీపమందున్న యా
దనుజాధీశ్వరు రావణాసురు మహోద్యానంబులో రాక్షసాం
గనలు న్గావలి గాయుచుండగ నశోకచ్ఛాయ శోకార్తయై
అనిశంబున్ రఘురామ! రామ! గుణధామాయంచునిన్ మ్రొక్క

47. ఆంజనేయుడు:—

మేఘశ్యామలా - శ్రీలోలా
దశరథరామా - శ్రీరామా పరంధామా
దశరథరామా - తారకనామా - రామా

విభీషణుడు:—

సీ. భానుకులోత్తంస వందితామరలోక
జానకీనాయక! శరణు శరణు
తాటకాప్రాణ విదారణ రఘురామ
సకల లోకాధార! శరణు శరణు
దిక్కు-నీవని వచ్చితిని దీనమందార
పరమపూరుష రామ! శరణు శరణు
మాతృపిత్రాదుల మాడ్కి- సంరక్షించు
సర్వలోకస్తుత్య! శరణు శరణు
గీ. రాను వెరచినాడ రక్షించు రక్షించు
మిపుడు నాకు నభయమిమ్ము యిమ్ము
చూడు చూడు నన్ను జొచ్చితి శరణమ్ము
కావుకావు నన్ను గరుణతోడ॥

అంగదుడు:—

ఉ. రావణ! సీతనిచ్చి యపరాధిని ని న్శరణంబు నొందితిన్
గావుమటంచు నన్ను గడకందగ వేడిన నిన్ను గాచెదన్
గావర మెత్తి యవ్విధముగాక పెనంగితివేని నిన్ను బా
హా విభవంబెలర్ప సమరావని ద్రుంతు సరాక్షసంబుగన్॥

అంగదుడు:—

చం. చెలఁగిడి నీమదం బడగ జేసిన యర్జును వేయిచేతులున్
నఱికి భుజావిజృంభణమునం గడుబేర్చిన జామదగ్న్యు వి
ల్విఱిచిన రాముబంటు వినవే నను నంగదు సర్వగర్వ ము
న్నెఱిసెడ నాలువారిధుల నిన్నటుముంచిన వాలిపుత్రుడన్॥

సులోచన:—

భాగేశ్వరి—త్రితాళ్

ననుబాసి పోదువా - ముందుగ - ప్రాణనాయకా
చరణదాసినైన నా - మొరల నాలకింపవయ్యో
కనుల పండువుగ నొకపరి - గానరావ నాథా! నను ॥నను॥

52. మందోదరి:—

భాగేశ్వరి—త్రితాళ్

మనవి వినుమా - నాథా
అలుక సేయగ మన కేలా॥
రాముని వేదా - రాముని - గెలువగ తరమగునా - బ్రహ్మాదుల
కైకసుడనుజపాల వినుమా ॥నా॥
తనయులు - బంధులు - ధరణిని గూలిరి — నుతచరితా
గతిలేని దానిగ - సతిని - విడి చెదవా నా ॥మ

53. రాముడు:—

ఉ. ఈ సమరంబులో [illegible] నాకు సహాయమొంచి వా
రాశి తరించు సేతువు నిరర్థకమయ్యెను కేశవర్య! యా
వేశము [illegible] యగ్రజుని వీడి విభీషణ! నన్ను గొల్చు నీ
యాశ [illegible] మీరలు గృహంబుల కేగుడి కేల పోరగన్॥

54. రాముడు:—

ఉ. భూరి భుజప్రతాపమున బొంగుచు నిర్జరకోటి మాటికిన్
బోర జయించితంచు బలు పోకలు పోదువు నీవు భీతిమై
బారక నిల్చి నాయెడ బ్రతాపము సూపుము చూపవేని నా
వారిజగర్భు డడ్డుపడవచ్చిన జంపుదు నిన్ను రావణా॥

55. రావణుడు:—

శా. ఓరీ నీచనరాధమా! వినుము శౌర్యోత్సాహ గంభీర దో
ర్వీరంబొప్ప రణంబు సేతునను చుంగ్ బీరంబులన్ బల్కెదో

రారా వారిజగర్భు డడ్డుపడగా రానీ మదీయాస్త్ర శ
స్త్రాదిరాచప్రకరంబులన్ బరపి నిన్నాలంబులో ద్రుంచెదన్॥

56. సీత:—

హంసానంది—ఆదితాళం.

నీలోన జేర్చుకొమ్మిదె - నీవె నాశరణంబు పావకా
జగతిలోన - ఈ - సీత సాధ్వియని - ప్రకటింపగ
యిదె - తగుసమయము ॥సీ॥
ఎవనికొరకు - పలుబాధల నొందియు - ఏ సహిం,
చి ప్రా - ణముల భరించితో - అట్టి నాదు - ప్రా
ణేశ్వరుడే నా - శీలంబును - శంకించెగాన - నా
శీలంబును - శంకించెగాన ॥సీ॥

75. మందోదరి:—

చ. సరసమనోరథాధి గమశాలి విభీషణుభార్యయైన యా
సరమయు రాముపత్నియగు జానకియుం దగ జెప్ప కృత్యముల్
పరువడి జేయగావలయు బన్నుగనోపననంగ రాదు కిం
కరిగతినుండ బాలయితి గర్మఫలంబులు దప్పిపోవునే।

78. అందరు:— మంగళం

సదా యీ ధరారాజ్యమెల్లన్
ముదంబార శ్రీరాము డేలన్
చిదానందమహా గాదె - శ్రీ మీరగా లోకమందున్
యిదె నీకు మంగళం - మదిన్ సంతసం బొందగను మా
సదా మాదుడెందమందున - నీ పదాబ్జాతముల్న
మ్మియుంటిమి - బ్రోవగన్ - నమామి - నమామి
యిదే జయమంగళం - జయ్ - జయ్ - జయ్॥

సంపూర్ణము.

బాను ముద్రాక్షరశాల. రాజమండ్రి. 1936.

సంపూర్ణ రామాయణము

